# విజిల్ బ్లోయర్ పోలసీ

**1) పరిచయము:**

ఇక మీదట **'ఐ సి సి ఎల్'** గా పిలువబడే ఈ 'ఐ టి జడ్ క్యాష్ కార్డ్ లిమిటెడ్', తమ అన్ని కార్యకలా పాలలోను ఉన్నత ప్రమాణములతో కూడిన నైతికమైన చిత్తశుద్ధికి కట్టుబడి, పారదర్శకత మరియు ఔచిత్యము కలిగి ఉంటుంది. వ్యాపార ఉన్నత ప్రమాణములు, సచ్ఛీలత, చిత్తశుద్ధి మరియు నీతి నియమములతో కూడిన ప్రవర్తన అవలంబించటం వలన సంస్థ యొక్క అన్ని విభాగముల వ్యవహార ప్రవర్తన న్యాయమైన, పారదర్శకమైన పద్ధతిని కలిగి ఉంటుందని **'ఐ సి సి ఎల్'** నమ్ముతుంది. **'ఐ సి సి ఎల్'** చే రూపొందించబడిన ప్రవర్తన నియమావళి (కోడ్) యందు, సంస్థ యొక్క మరియు ఉద్యోగులందరి చర్యలను పరిపాలించే నియమములు మరియు ప్రమాణాలని పొందుపరిచారు. కోడ్ ఉల్లంఘనల్ని/ కాగల ఉల్లంఘనల్ని గుర్తించే విజిల్ బ్లోయర్ పాత్రని బలహీనపరచకూడదు.

**"ఏ విధమైన వాస్తవ కోడ్ ఉల్లంఘన జరిగినా లేక జరిగే అవకాశం ఉన్నా లేక కంపెనీ యొక్క వ్యాపారమును లేక గౌరవమును ప్రభావితము చేయగల విషయము అతని దృష్టికి వచ్చినా తక్షణమే యాజమాన్యమునకు 'ఐ సి సి ఎల్' లోని ప్రతీ ఉద్యోగి తెలియజేయవలెను."**

**2. ఉద్దేశ్యములు మరియు విస్తారము:**

నైతిక విలువలు, నిజాయితీ మరియు చిత్తశుద్ధి లేదా **'ఐ సి సి ఎల్'** యొక్క ప్రవర్తనా నియమావళికి ఏ విధమైన ఉల్లంఘనకి సంబంధించిన గంభీరమైన విషయములమీద దృష్టి సారించడానికి ఈ పోలసీ విజిల్ బ్లోయర్ కి మార్గం కల్పించడానికి లక్ష్యంగా పెట్టుకుంది.

**3. నిర్వచనాలు మరియు అర్థములు**

<u>**నిర్వచనాలు:**</u>

ఈ పోలసీలో ఉపయోగించిన ముఖ్యమైన పదాలకు నిర్వచనములు ఈ క్రింద ఇవ్వబడినవి:

a) "ఆడిట్ కమిటీ" అనగా కంపెనీల చట్టం 1996 లోని సెక్షన్ 292 (ఎ) మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ లోని లిస్టింగ్ ఎగ్రిమెంట్ యొక్క 49 వ క్లాజు ప్రకారం, ఎప్పుడు తగినది అనుకుంటే అప్పుడు, కంపెనీ యొక్క బోర్డ్ డైరెక్టర్లచే నియమింపబడిన ఆడిట్ కమిటీ.

b) “కోడ్” అనగా వాడుకలో నున్న **‘ఐ సి సి ఎల్’** యొక్క ప్రవర్తనా నియమావళి.

c) “ఉద్యోగి” అనగా కంపెనీలో ప్రస్తుతం భారతదేశంలో గాని, విదేశములలో గాని పనిచేయుచున్న, ఒకప్పుడు పనిచేసియున్న ఆ కంపెనీలోని ప్రతి ఉద్యోగి.

d) “విచారకులు” అనగా రక్షిత డిస్ క్లోజర్ గురించి పరిశోధించే ప్రక్రియలో ఆడిట్ కమిటీ వారు సమీపించి లేదా సంప్రదించి, నియమించి, అధికారమిచ్చిన వ్యక్తులు ఈ వ్యక్తులు **‘ఐ సి సి ఎల్’** ఉద్యోగులు కావచ్చు/కాకపోవచ్చు.

e) “రక్షిత డిస్ క్లోజర్” అనగా కంపెనీలో జరుగు అవినీతి లేక తగని చర్యని బహిరంగ పరచడం లేదా తెలియజేయడం, విజిల్ బ్లోయర్ సదుద్దేశ్యముతో తెలియజేసిన సమాచారం.

f) “సబ్జెక్ట్” అనగా ఏ వ్యక్తి మీద వ్యతిరేకముగా ఒక రక్షిత డిస్ క్లోజర్ చేయబడినదో లేదా ఏ వ్యక్తికి వ్యతిరేకముగా పరిశోధనలో సాక్ష్యం సేకరించబడినదో, ఆ వ్యక్తి

g) “విజిల్ బ్లోయర్” అనగా ఆ కంపెనీలో ప్రస్తుతం పనిచేయుచున్న లేక పూర్వం పనిచేసియున్న వ్యక్తిగాని,వినియోగదారుడుగాని,విక్రయదారుడుగాని ఆ సంస్థ యొక్క సభ్యుడుగాని ప్రత్యేకంగా ఒక వ్యాపార లేక ప్రభుత్వ ఏజన్సీకు చెందిన వ్యక్తిగాని దుష్ప్రవర్తన గురించి సంబంధిత అధికారులకు గాని, ఆ దుష్ప్రవర్తన సరిచేసే సంకల్పన ఉన్న వారికి గాని తెలియ జేయు వ్యక్తి. ఆ దుష్ప్రవర్తన, చట్టమును , నియమమును,నియంత్రణల ఉల్లంఘనగాని, ప్రజాహిత కార్యములకు అడ్డు తగులేదిగాని, మోసం, ఆరోగ్య/రక్షణ నిబంధనల ఉల్లంఘన గాని, తనకున్న అధికారమును దుర్వినియోగపరచుట మరియు అవినీతి కావచ్చును.

<u>అర్థము</u>

ఈ పోలసీ, విరుద్ధమైన ఉద్దేశము కనిపించకపోతే

- ఏకవచనము, బహువచనమును కూడా కలిగి ఉంటుంది. అలాగనే బహువచనము, ఏక వచనమును కూడా కలిగి ఉంటుంది.
- పురుష లింగం, స్త్రీ లింగం  లేదా నపుంసక లింగాల అంతర్భావాన్ని మాత్రమే తీసుకునే ఏదైన పదం లేదా భావం, అన్ని లింగాల అంతర్భావాన్ని తీసుకోవాలి.

**4. పద్ధతి:**

a) అన్నీ 'రక్షిత డిస్ క్లోజర్'లు కంపనీ యొక్క ఆడిట్ కమిటీ ఛైర్ మెన్ కు తెలియ చేయవలెను. ప్రస్తుత ఛైర్ మెన్ ను సంప్రదించుటకు వివరములు ఈ క్రింద ఇవ్వబడినవి.

శ్రీ ఎమ్ ఎమ్ చితలె, ఆడిట్ కంపెనీ ఛైర్ మెన్
ఐ టి జెడ్ కేష్ కార్డ్ లిమిటెడ్.
6 వ ఫ్లోర్, ఎవరెస్ట్ స్క్వేర్ , శ్రద్ధానంద్ రోడ్
విలె పార్లె (ఈస్ట్ ) ముంబాయి - 400057
ఈ-మెయిల్ ఐడి  ammc@mmchitale.com

b) రక్షిత డిస్ క్లోజర్'ల గురించి లేవనెత్తిన విషయములు పూర్తిగా అర్థమగుటకు వ్రాత పూర్వకంగా తెలియజేయుట మంచిది. ఇది టైపు చేయుట ద్వారా లేదా స్పష్టమైన చేతి వ్రాతతో, ఇంగ్లీషులో లేదా విజిల్ బ్లోయర్ యొక్క ప్రాంతీయ భాషలోగాని ఉండవలెను. ఆ రక్షిత డిస్ క్లోజర్' ఒక కవరింగ్ లేఖతో ఆడిట్ కమిటీ ఛైర్ మెన్ కు విజిల్ బ్లోయర్ యొక్క వివరములు తెలుపుతూ పంపడం మంచిది. ఆ ఛైర్ మెన్ చిరునామా లేని రిపోర్ట్ పై కూడా స్వయముగా విచక్షణతో విచారణకు ఆదేశించవచ్చును.

c) ఆ కవరింగ్ లేఖను తీసివేసి, ఆడిట్ కమిటీ ఛైర్ మెన్ సదరు 'రక్షిత డిస్ క్లోజర్'ల గురించి ఆడిట్ కమిటీలోని సభ్యులతో చర్చించి ఒకవేళ తగినది అని భావిస్తే, ఆ 'రక్షిత డిస్ క్లోజర్'ను పరిశోధకునికి పరిశోధన కొరకు పంపవచ్చును.

d) 'రక్షిత డిస్ క్లోజర్'లు నిరాధారముగా కాకుండా లేదా ముగింపు స్వభావం లేకుండా మరియు వీలైనంత నిర్దుష్టమైన సమాచారముతో పూర్తి నిజములే ఉండాలి.ఇది వ్యవహారము యొక్క స్వభావం మరియు తీవ్రతను బట్టి ప్రాధమిక పరిశోధనా విధానం యొక్క అత్యవసరాన్ని అంచనా వేయుటకు వీలౌతుంది.

**5. విచారణ:**

a) ఈ పోలసీ క్రింద రిపోర్ట్ చేయబడ్డ 'రక్షిత డిస్ క్లోజర్'లు అన్నీ, క్షుణ్ణంగా పరిశోధకునిచే విచారించబడతాయి.

b) పరిశోధకునికి సంబంధించిన లేదా ప్రమేయమున్న 'రక్షిత డిస్ క్లోజర్'ల విచారణలో పరిశోధకుని స్వాతంత్ర్యానికి ఆటంకము కలగవచ్చునని ఆడిట్ కమిటీ అభిప్రాయపడితే, అవసరమైతే, విచారణను ఆడిట్ కమిటీ వారే నిర్వహించవచ్చును.

c) పరిశోధన మరియు చట్ట పరిధిలో ఉన్నంతవరకు ఆ సబ్జెక్ట్ యొక్క వివరములు వీలైనంత వరకు గోప్యముగా ఉంచబడును.

d) ఆ సబ్జెక్ట్ కి క్రమబద్ధంగా జరిగే విచారణ ప్రారంభము నుండే వారిపైగల ఆరోపణల వివరములు సాధారణంగా తెలియచేయబడతాయి. ఆ విచారణా సమయంలో వారు చెప్పదలచుకున్న విషయాలు చెప్పే అవకాశములు ఇవ్వబడును.

e) సబ్జెక్ట్ కి విచారణలో పరిశోధకునితో లేదా ఆడిట్ కమిటీతో పూర్తిగా సహకరించే బాధ్యత కలదు. అయితే కేవలం తప్పును ఒప్పుకొనుట మాత్రం సహకారం కాదు.

f) పరిశోధకుని మరియు/లేదా ఆడిట్ కమిటీ సభ్యులను మరియు/లేదా విజిల్ బ్లోయర్ ని కాకుండా తమకిష్టమైన ఏ ఇతర వ్యక్తి లేక వ్యక్తులను సంప్రదించే హక్కు సబ్జెక్ట్ కి ఉంది. విచారణ జరుగుతుండగా సబ్జెక్ట్ వారి తరుపున ఏ సమయంలోనైనా వకీలుని తమ ఖర్చుతో పెట్టుకొనే స్వాతంత్ర్యం ఉంది.

g) సబ్జెక్ట్ కి, తనపై జరుగు విచారణలో కలుగజేసుకొనకుండా ఉండే బాధ్యత ఉంది. సాక్ష్యములను నిలిపిఉంచుట, నాశనము చేయుట లేదా పాడుచేయుటగాని మరియు సాక్ష్యములపై ప్రభావం చూపుటగాని, సంబోధించుటగాని, భయపెట్టుటగాని సబ్జెక్ట్ చేయరాదు.

h) అలా చేయకూడదని బలమైన కారణములు లేకపోతే, విచారణ రిపోర్ట్ లో ఉన్న ముఖ్యమైన వివరములపై సబ్జెక్ట్ కి ప్రతిస్పదించే అవకాశం ఇవ్వబడుతుంది. ఆ సబ్జెక్ట్ పై వచ్చిన ఆరోపణల పై చాలినంత మరియు మంచి సాక్ష్యాధారములు లేని యెడల ఆ ఆరోపణలను పరిగణించరు.

i) విచారణ యొక్క ఫలితం గురించి తెలుసుకొనే హక్కు సబ్జెక్ట్ కి కలదు.అతనిపై ఆరోపణలు ఋజువు కాని పక్షంలో, సబ్జెక్ట్ లేదా కంపనీ యొక్క ఆసక్తి మేరకు ఆ వివరములను బహిరంగ పరచు విషయముపై సబ్జెక్ట్ ని సంప్రదించవలెను.

j) సాధారణంగా 'రక్షిత డిస్ క్లోజర్' అందిన 45 నుండి 90 రోజులలో ఈ విచారణ పూర్తి చేయవలెను.

6. **రిపోర్టింగ్:**

పరిశోధకుడు/లు తమకి ఇచ్చిన అన్ని 'రక్షిత డిస్ క్లోజర్'ల గురించి, ప్రాధమిక రిపోర్ట్ లతో సహా ఒకవేళ ఉంటే, మునుపటి రిపోర్ట్ నుంచి క్రమ పద్ధతిన ఆడిట్ కమిటీ వారికి రిపోర్ట్ ని ఇవ్వాలి. ఒకవేళ విచారణా ఫలితముల ఏమైనా ఉంటే అవికూడా ఇవ్వాలి.

7. **నిర్ణయము:**

ఒక విచారణలో, ప్రాధమిక రిపోర్ట్ లతో సహా ఒకవేళ ఉంటే, చేయకూడని లేదా అవినీతి చర్య తలపెట్టినట్లు ఆడిట్ కమిటీ నిర్ణయానికి వస్తే , ఆడిట్ కమిటీ సరైనదని భావిస్తే, ఆడిట్ కమిటీ క్రమశిక్షణ చర్యని తీసుకొమ్మని కంపెనీ యాజమాన్యం వారికి తెలియచేస్తారు.

8. **రక్షణ/ అనర్హత:**

(a) యాజమాన్యము నుండి, మంచి విజిల్ బ్లోయర్లకి ఏవిధమైన అన్యాయం జరగకుండా రక్షణ పొందేటట్లు చూస్తారు.

చట్టానికి లోబడి, విజిల్ బ్లోయర్ యొక్క వివరములు వీలైనంత వరకు రహస్యముగా ఉంచ బడతాయి. పరిశోధకునికి యొక్కగాని లేదా ఆడిట్ కమిటీ యొక్క పరిధులను మించి విజిల్ బ్లోయర్లయొక్క వివరములు బయటకు వచ్చే అవకాశముంటుందని విజిల్ బ్లోయర్లు హెచ్చరింపబడతారు.

ఈ విచారణలో సహాయపడే ఏ ఇతర ఉద్యోగికైనను కూడా విజిల్ బ్లోయర్ తో సమానంగా రక్షణ ఇవ్వబడతారు.

(b) అయితే, ఈ పోలసీ క్రింద రక్షణ అనగా ఆరోపణ నిజమైనది కాదని లేదా కపటమైనది అని తెలిసి కూడా లేదా దురుద్దేశ్యముతో విజిల్ బ్లోయర్ చేసిన తప్పుడు సమాచారము / అబద్ధపు ఆరోపణ వలన తీసుకునే క్రమశిక్షణ చర్య నుండి రక్షణ ఉండునని భావంకాదు.ఈ పాలసీ క్రింద

అటువంటి దురుద్దేశ పూర్వకమైన/అల్పమైన/నిరాధారమైన/ద్వేషంతో 'రక్షిత డిస్ క్లోజర్' మూడు సార్లు విజిల్ బ్లోయర్లు చేసినచో తదుపరి 'రక్షిత డిస్ క్లోజర్' రిపోర్టు చేయడానికి అర్హతని కోల్పోతారు. అటువంటి విజిల్ బ్లోయర్లపైన, ఆడిట్ కమిటీ వారి సిఫార్సు మేరకు, సరైనదని అనిపిస్తే, తగిన క్రమశిక్షణ చర్యని తీసుకోడానికి కంపనీ హక్కుని కలిగిఉంది.

**9. డ్యాక్యుమెంట్లను భద్రంగా ఉంచుట:**

వ్రాతపూర్వకమైన అన్ని విధములైన 'రక్షిత డిస్ క్లోజర్లు' మరియు డ్యాక్యుమెంట్ చేసిన సంబంధించిన విచారణ ఫలితములతో సహా ఆ కంపెనీ కనీసం ఏడు సంవత్సరముల వరకు భద్రంగా ఉంచుతుంది.

**10. సవరణ:**

కంపెనీ ఈ పొలసీని పూర్తిగా గాని, పాక్షికంగా గాని, ఎప్పుడైనను బోర్డ్ డైరెక్టర్ల సమ్మతితో ఏ విధమైన ముందు నోటీసు లేకుండా, ఏ విధమైన కారణములు తెలుపకుండా సవరించే హక్కు కంపనీకి ఉంది.